మహాకుంభాభిషేక సంప్రోక్షణ వైభవంగా నిర్వహించాలి

● రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్

యాదగిరిగుట్టలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ శ్రీధర్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి17 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు నిర్వహించే స్వర్ణ విమానగోపురం మహాకుంభాభిషేక సంప్రోక్షణ కార్యక్రమం ప్రశాంతంగా జరిపేందుకు సబంధిత అధికారులకు కేటాయించిన పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆలయ ఈఓ భాస్కరరావు, జడ్పీ సీఈఓ శోభారాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఏసీపీ రమేశ్, మండల తాసీల్దార్, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహాకుంభ సంప్రోక్షణకు ముస్తాబు

దివ్య స్వర్ణతాపడ విమాన గోపుర మహా కుంభ సంప్రోక్షణకు ఆలయ అధికారులు ముస్తాబు చేస్తున్నారు. ఈ నెల19 నుంచి 23 వరకు ఆలయంలో నిర్వహించే పంచకుండాత్మక పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. ప్రధానాలయ ఉత్తర మాఢవీధుల్లో యాగశాల నిర్మాణాలు నేటితో పూర్తికానున్నాయి. 5 యాగశాలలతో, స్వామి, అమ్మవార్లలను ప్రతిష్ఠించేందుకు వేదికను ప్రత్యేకంగా నిర్మించారు. ఈ నెల 23న చేపట్టే విమానగోపురం మహాకుంభ సంప్రోక్షణకు కావాల్సిన పనులను సాగుతున్నాయి.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటున్నారు

మాట్లాడుతున్న ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

● ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి17: రాష్ట్ర సాధకుడు, రైతు పక్షపాతి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాష్ట్ర తొలిసీఎం కేసీఆర్ వెంటనే తమ పయనం ఉంటుందని ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. యాదగిరి గుట్ట పట్టణంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ జన్మదిన వేడుకలకు జనం పెద్ద ఎత్తున వచ్చి ఆయనపై ఉన్న అభిమానాన్ని మరోసారి చాటుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆరే మళ్లీ రావాలని ప్రజలు పట్టుదలతో ఉన్నారని దీన్నిబట్టి తెలుస్తున్నదని చెప్పారు. దొంగ హామీలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. ఓట్లు వచ్చినప్పుడల్లా రేవంత్ రైతు భరోసా అని ప్రజలకు మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, గంజి సూర్యనారాయణ, బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటలో తాళం వేసి ఇండ్లల్లో చోరీ

రామన్నపేట, ఫిబ్రవరి17: పట్టణ కేంద్రంలోని ఎంప్లాయీస్ కాలనీలో ఆదివారం రాత్రి మూడు ఇండ్లలో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కమిడిశెట్టి శ్రీనివాస్ విద్యుత్ శాఖ లోని ఈఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. శనివారం అతని కూతురి వివాహం జరిగింది. ఆదివారం పెండ్లి కుమారుడి ఇంటివద్ద జరిగే వివాహ రిసెప్షన్ తొండ తిరుమలగిరికి ఇంటికి తాళం వేసి బంధువులతో కలిసి వెళ్లారు. తిరిగి రాత్రి రెండన్నర గంటల సమయంలో వచ్చారు. వచ్చే సమయానికి ఇంటి తాళం తీసి ఉండి వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువా తాళం దొరకక పోవడంతో వచ్చిన బంధువుల బ్యాగులను చిందర వందర చేసి అందులోని 10వేల రూపాయల నగదును దొంగిలించుకుపోయారు. అలాగే తన ఇంటి పైన అద్దెకు ఉంటున్న కానిస్టేబుల్ చెన్నకేశవ కూడా ఇంటికి తాళం వేసి కోదాడకు వెళ్లాడు. అతని ఇంటి తాళం పగుల గొట్టి బీరువాలోని 3తులాల బంగారం, 20తులాల వెండి అభరణాలను ఎత్తుకెళ్లారు. వీరి ఇంటిపక్కనే నివాసం ఉంటున్న రిటైర్డ్ పోలీస్ అధికారి సత్యనారాయణ ఇంటికి తాళం వేసి వారితో కలిసి రిసెప్షన్‌కు వెళ్లగా అతని ఇంటితాళాలు పగులగొట్టి చోరికి యత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లను రప్పించి ఆధారాలు సేకరించారు.

లింగారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

లింగారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 17: మండలంలోని ఏనుబాముల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, పబ్లిక్ క్లబ్ మాజీ సభ్యుడు గుద్దేటి లింగారెడ్డి (80) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు. లింగారెడ్డి భౌతిక కాయాన్ని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జూలకంటి జీవన్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, గంపల సుందర్, మట్టపల్లి గురువయ్య, లింగయ్య, మల్లారెడ్డి, బొల్ల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

నాగారం, ఫిబ్రవరి 17: మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు షేక్ మదర్ నాయనమ్మ షేక్ హుస్సేన్‌బీ మరణించగా, వారి కుటుంబానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల నాయకులు సోమవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల నాయకులు గుండగాని అంబయ్య, పొదిల రమేశ్, కూరం వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్, శాంతినగర్ మాజీ సర్పంచ్ షేక్ నాగుల్‌మీరా, మాజీ ఉప సర్పంచ్ పొదిల శ్రీను, బడేసాబ్, హుస్సేన్, కరీం, నజీర్, సయ్యద్ తదితరులు పాలొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, BASANI ESWARYA YUGENDRA KUMAR, S/o. Basani Sailu Eswarya (Old Name) R/o. H.No.6-3-579, Gandhinagar, Near Yadava Sangam, Nalgonda Town & District, Telangana State, I have changed my name as BASANI YUGENDHAR KUMAR S/o.Basani Eswaraiah. (New Name).

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

ప్రభుత్వ దవాఖానలో ప్రసవంతో తల్లీబిడ్డ క్షేమం

● కలెక్టర్ హనుమంతరావు

గుండాల : అనంతారంలో గర్భిణికి పోషకాహార కిట్టు అందజేస్తున్న కలెక్టర్ హనుమంతరావు

గుండాల, ఫిబ్రవరి 17 : ప్రభుత్వ దవాఖానలో ప్రసవంతో తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అమ్మకు ఆత్మీయ భరోసా కార్యక్రమం ప్రారంభంలో భాగంగా మండలంలోని అనంతారంలో సోమవారం హైరిస్క్ గర్భిణి కుమ్మరికుంట్ల అపర్ణ ఇంటికి అధికారులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమెకు ఆరోగ్య సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో సాధారణ ప్రసవాలకు సహకరించాలన్నారు. హైరిస్క్ గర్భిణులను జిల్లా వ్యాప్తంగా గుర్తించామని, వారిని అధికారులతో కలిసి సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్నం ఇచ్చే సమతుల్య ఆహారం తీసుకోవాలని చెప్పారు. అనంతరం అపర్ణకు పోషకాహార కిట్టు అందజేశారు. మార్చి నెలలో జిల్లా వ్యాప్తంగా 620 మంది గర్భిణులు ఉన్నారని, ప్రతి నెల లేదా 15 రోజులకు ఒక సారి వారిని కలెక్టర్ స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారి వరకు కలిసి సలహాలు, సూచనలు ఇచ్చేలా ప్రణాళిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు అంగన్‌వాడీ, ఆశ వర్కర్లను పలు రికార్డుల గురించి అడిగి సూచనలు చేశారు. తదనంతరం ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న నల్ల మహేశ్‌ను పరామర్శించి ఆరోగ్య సూత్రాలు చెప్పారు. పదో తరగతి విద్యార్థిని చెరుపల్లి శైని ఇంటికి వెళ్లి ఎలా చదువుతున్నావు.. పాఠశాలలో సార్లు బాగా చెప్తున్నారా.. ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పలు ప్రశ్నలు వేయగా శైని సమాధానం చెప్పడంతో అభినందించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పడిన కరెంట్ సమస్యలను కాలనీ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఏఈకి ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట డీఎంహెచ్‌ఓ మనోహర్, తాసీల్దార్ జల కుమారి, సీడీపీఓ జోత్స్న, మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, ఎంపీడీఓ దేవేందర్‌రావు, హెచ్‌వీ కరుణ, హెచ్‌ఏ రవి, అంగన్‌వాడీ టీచర్లు ఉప్పలమ్మ, స్వప్న తదితరులు ఉన్నారు.

కాళ్లు మొక్కుతా సారూ.. ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి

గుండాల మండలం అనంతారం గ్రామానికి వచ్చిన కలెక్టర్ హనుమంతరావు గ్రామానికి చెందిన తూటి నర్సింహ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకుకున్నాడు. తాను కిరాయి ఇంట్లో ఉంటున్నానని, ఇటీవల ఇల్లుకు దరఖాస్తు చేసుకున్నా గ్రామ సభలో పేరులో రాలేదని కలెక్టర్ కాళ్లపై పడి ప్రాధేయపడ్డాడు. త్వరలో ఇల్లు మంజూరయ్యేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

సాధారణ ప్రసవాలు పెంచేందుకు దృష్టి సారించాలి

బొందుగులలో గర్భిణితో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి శాంతి

చౌటుప్పల్, ఫిబ్రవరి 17 : ప్రభుత్వ ఆసుపత్రిల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. అమ్మకు ఆత్మీయ భరోసా కార్యక్రమం ప్రారంభంలో భాగంగా సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి పలు గ్రామాల్లో ఆయన గర్భిణుల ఇండ్ల వద్దకు వెళ్లారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. తాసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, డిప్యూటీ డీహెచ్‌వో యశోధ, మండల వైద్యాధికారి సిహెచ్ కాటంరాజు, ఐసీడీఎస్ అధికారులు శోభారాణి, సూర్యకళ, సువర్ణ, వైద్యులు సంపత్, నరేశ్, సుమ, శివ పాల్గొన్నారు.

అమ్మ ఆత్మీయ భరోసాతో గర్భిణులకు శ్రీ రామరక్ష

వలిగొండ : అమ్మ ఆత్మీయ భరోసా పథకం గర్భిణులకు శ్రీ రామరక్షగా నిలుస్తుందని తాసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని టేకులసోమారంలో సోమవారం నెలల నిండిని వాణి అనే గర్భిణి ఇంటికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి వెళ్లారు. న్యూట్రిషన్ కిట్‌ను అందించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట హైల్త్ ఇన్‌స్పెక్టర్ సుకన్యారెడ్డి, ఆశ వర్కర్ వసంత, అంగన్‌వాడీ టీచర్ దుర్గ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లోనే కాన్పులు చేయించుకోవాలి

రామన్నపేట : గర్భినులు ప్రభుత్వ దవాఖానల్లోనే కాన్పులు చేయించుకోవాలని ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ అన్నారు. మండలంలోని కొమ్మాయిగూడెంలో సోమవారం గర్భినుల ఇంటికి వెళ్లి వారికి అవగా హన కల్పించారు. ఆయన వెంట ఎంపీఓ రవూఫ్ అలీ, హెచ్ ఈఓ గోపాల్, సూపర్‌వైజర్లు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

రాజాపేట : ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల బొందుగులలో దివ్య అనే గర్భిణి ఇంటికి వెళ్లి ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. పౌష్టికాహార కిట్టు అందజేశారు. అనంతరం పల్లె ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఎంపీడీఓ కూతల నాగవేణి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గర్భిణులకు న్యూట్రిషియన్ కిట్లను అధికారులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఇందిర, తాసీల్దార్ నాగదివ్య, ఎంపీఓ చంద్రశేఖర్, వ్యదర్శి సాయికుమార్ ఉన్నారు.

చౌటుప్పల్ : ఎస్.లింగోటంలో గర్భిణికి న్యూట్రిషన్ కిట్టు అందజేస్తున్న ఆర్డీఓ శేఖర్ రెడ్డి

రామన్నపేట: కొమ్మాయిగూడెంలో గర్భిణులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ యాకూబ్ నాయక్

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి17 : మండలంలోని పల్లెర్లలో కొమ్ము నర్సయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడైన నరేశ్‌తో కలిసి 2008–9 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.14,500 ఆర్థికసాయం అందజేశారు. రవికుమార్, నరేశ్, శేఖర్ పాల్గొన్నారు.

చదువు కోసం..

మోత్కూరు, ఫిబ్రవరి 17 : మండలంలోని పాటిమట్లకు చెందిన కురిమేటి నవీన్ చదువు కోసం పారిశ్రామిక వేత్త ఎగమాటి రాంరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన కురిమేటి నవీన్ పారా మెడికల్ చదువుతున్నాడు. పేదవాడైన అతడికి ఆర్థిక స్తోమత లేదు. తల్లి కూలీ పనులు చేస్తూ చదివిస్తున్న విషయం తెలుసుకున్న దాత రూ.35 వేలను అందించారు. మాజీ సర్పంచ్ బండ విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం భవనానికి ఫర్నిచర్ అందజేత

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి17 :మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పద్మశాలి సంఘం భవనానికి గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు రూ.20వేల విలుగల ఫర్నిచర్‌ను సోమవారం అందజేశారు. భవనంలో జరిగే సమావేశాల కోసం ఫర్నిచర్‌ను అందజేసిన విష్ణుకు పద్మశాలి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

కబేళాకు తరలిస్తున్న గోవుల పట్టివేత

చౌటుప్పల్, ఫిబ్రవరి 17 : అక్రమంగా కబేళాకు తరలిస్తున్న గోవులను సోమవారం మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామస్తులు పట్టుకున్నారు. సూర్యాపేట నుంచి హైదరాబాద్‌లోని బహదూర్ పేటకు బొలేరో వాహనంలో 9 గోవులను తరలిస్తున్నారు. గోవుల వాహనాన్ని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వాటిని జియాగూడ గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

అడ్డగూడూరు, ఫిబ్రవరి 17: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండ కొమురయ్య తల్లి బండ నర్సమ్మ (70) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. నర్సమ్మ మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్ రెడ్డి,నాయకులు నాగులపల్లి దేవగిరి. బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మోటకొండూర్, ఫిబ్రవరి 17: మండలంలోని వర్టూర్ ఫీడర్ 11కేవీకి సంబంధించిన లైన్‌లో పలు మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఫీడర్ నుంచి సరఫరా అయ్యే విద్యుత్ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు.

కోతుల దాడిలో బాలుడికి గాయం

మోత్కూరు, ఫిబ్రవరి 17 : మున్సిపాలిటీ పరిధిలోని బుజలాపురంలో బాలుడిపై కోతులు దాడి చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పంజాల అవినాశ్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా ఒక్కసారి పైకి వచ్చిన కోతులు దాడి చేసి కరిచాయి. బాలుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు.

రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు చరిత్ర విభాగం ప్రాజెక్ట్

రామగిరి, ఫిబ్రవరి 17 : త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎన్‌జీ కళాశాల చరిత్ర విభాగం విద్యార్థులు రూపొందించిన 'నల్లగొండ పట్టణంలో చారిత్రక ప్రదేశాలు' ప్రాజెక్టు ఎంపికైంది. దాంతో సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, అధ్యాపకులు చరిత్ర విభాగం విద్యార్థులను అభినందించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

చిట్యాల, ఫిబ్రవరి 17 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్ఐ ఎన్.ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా శాంతినగర్‌కు చెందిన ధరావత్ సాయి ప్రసాద్ (20) హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో పాటు తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ నెల 16న మండలంలోని పెద్దకాపర్తి శివారులో గల గాంధీ గుడి సమీపంలో పురుగుల మందు తాగాడు. విషయాన్ని మిత్రుడికి చెప్పడంతో అతను వచ్చి సాయిప్రసాద్‌ను చికిత్స నిమిత్తం 108లో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడి తల్లి లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దక్షిణాఫ్రికాలో నేరడ వాసి పుస్తకావిష్కరణ

చిట్యాల, ఫిబ్రవరి 17 : మండలంలోని నేరడ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు రాపోలు సీతారామరాజు అనువదించిన నెల్సన్ మండేలా ఆత్మకథ 'స్వేచ్ఛ కోసం సుదీర్ఘ ప్రయాణం' పుస్తకాన్ని ఆదివారం సాయంత్రం దక్షిణాఫ్రికాలోని తెలుగు వారి సమక్షంలో ఆవిష్కరించారు. చిట్యాల మండలానికి చెందిన రచయిత అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండటంపై మండలానికి చెందిన కవులు ఏనుగు నర్సింహారెడ్డి, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, కందిమళ్ల రాంరెడ్డి, ఎల్లోజు బ్రహ్మాచారి, కుకుడాల గోవర్ధన్, పెరుమాళ్ల ఆనంద్, సాగర్ల సత్తయ్య, పగిడిపాటి నర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

షరతులు లేకుండా రైతు భరోసా ఇవ్వాలి

చిట్యాల, ఫిబ్రవరి 17 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణ మాఫీ, రైతు భరోసా ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం జరిగిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం వానకాలం, యాసంగి పంటలకు సంబంధించిన రైతుభరోసా ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, నాయకులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య, అయితరాజు నర్సింహ, సుధాకర్‌రెడ్డిపాల్గొన్నారు.

'చలో విద్యుత్ సౌధ'ను జయప్రదం చేయాలి

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 17: రాష్ట్రంలోని 23 వేల మంది ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన టీవీఎస్‌ఈ (తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్) జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ రాష్ట్ర కో–చైర్మన్ చింత ఎల్లయ్య, జిల్లా చైర్మన్ మేడ మారయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో చలో విద్యుత్ సౌధ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఐటీఐ చేసిన ఆర్టిజన్లకు జేఎల్ఎం, జేపీఏ ఇవ్వాలని, డిగ్రీ, పీజీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్, డిప్లొమా ఉన్నవారికి సబ్ ఇంజినీర్ పోస్ట్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వైస్ చైర్మన్ వెన్నమల్ల నరేందర్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు ఎం.ఎ.రహమాన్, కన్వీనర్ దొమ్మటి మురహరి, రామస్వామి, రవీంద్రాచారి, ఎల్.రవి, జీవన్, శ్రీధర్, మల్లయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భారం మోయలేం

● ఎంపీడీఓకు పంచాయతీ కార్యదర్శుల వినతి

ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఆలేరు రూరల్, ఫిబ్రవరి17 : మార్చి 1 నుంచి గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్థిక భారాన్ని తాము నిర్వహించలేమని మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు వారు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చింతకింది రామకృష్ణ, సర్వర్‌నాయక్, రాహుల్‌రెడ్డి, ఇందిర, తిరుమలాచారి, కనకరాజు, శ్రీలత తదితరులున్నారు.

ఉపాధి హామీ పనులను గుర్తించాలి : ఎంపీడీఓ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రాములునాయక్

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి17 : మండలంలోని అన్ని గ్రామాల్లో ముందస్తుగా ఉపాధి పనులను గుర్తించి జాబ్‌కార్డు కలిగిన ప్రతి కూలీకి పనికల్పించాలని ఎంపీడీఓ రాములునాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో అన్ని రకాల పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలను పెంచడంతో పాటు ప్రధానవిధుల వెంట, ఖాళీ స్థలాలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీఓ లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బొడిగె రమేశ్, టీఏలు యాదిరెడ్డి, శ్రీశైలం, సోమయ్య పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

షటిల్ క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ గోపాల్‌రెడ్డి

మోత్కూరు, ఫిబ్రవరి 17: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడాతాయని ఎస్ఐ డి నాగరాజు, ఎంఈఓ టి.గోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశా